జమీన్ రైతు

Regd. No. H. NL. 15

సంపుటి: [illegible] సంచిక: [illegible]

స్థాపితం: 1930

4-9-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

చంద్రబాబు ఢిల్లీకి తరలిపోతున్నాడు!

- ★ అవినీతి ఆరోపణల తాకిడినుంచి తప్పించుకునేందుకు మార్గాన్వేషణ!
- ★ రాజ్యసభ సభ్యత్వం, తద్వారా పార్లమెంటరీ పార్టీ నాయకత్వం
- ★ ఉపేంద్ర తోక కత్తిరింపు- ఎం. పి.ల విచ్చలవిడికి ఆటకట్టు!
- ★ ప్రధాన కార్యదర్శిగా తులసి రెడ్డి- ఒక్క దెబ్బకు ఎన్ని పిట్టలో?

చంద్రబాబునాయుడ్ని [illegible] రాష్ట్ర రాజకీయాలనుంచి దూరంగా పెట్టా [illegible] [illegible] ఎన్టీఆర్ [illegible]

[illegible] పార్టీ ప్రధాన కార్యదర్శి [illegible] మొత్తం పార్టీ [illegible]

[illegible] ఎన్టీఆర్ [illegible] చంద్రబాబు పునః ప్రాభవం [illegible]

ఈ పరిస్థితులలో కొంతకాలం రాష్ట్ర రాజకీయాలకు దూరంగావుంటే అన్ని [illegible] ఎన్టీఆర్ భావిస్తున్నారు. [illegible] అనుగుణంగా, [illegible] ఎల్ [illegible] ప్రసాద్ రాజ్యసభ సభ్యత్వం [illegible] 5 తేది ఎన్నిక జరుగుతుందని ఎన్నికల కమీషన్ ప్రకటించింది మార్చి 7 తేది వరకు ఈ సభ్యత్వం వుంటుంది [illegible] ఈ సీటు తెలుగుదేశానికి [illegible] లేదు.

రాజ్యసభ సభ్యుడుగా చంద్రబాబును ఢిల్లీకి పంపడం ద్వారా ఎన్టీఆర్ పలు ప్రయోజనాలు ఆశిస్తున్నారు. వాటిలో ప్రధానమైనది ఉపేంద్ర తోక కత్తిరింపు. పార్లమెంటరీపార్టీ నాయకుడిగా ఉపేంద్ర ఇప్పుడు ఢిల్లీలో అత్యంత కీలకస్థానంలో వున్నారు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి ఇది ఎన్టీఆర్‌కు గిట్టడంలేదు. [illegible] జనార్దన్‌రెడ్డి, సత్యనారాయణ [illegible] ఉపేంద్ర ఎక్కువగా [illegible] చంద్రబాబు అన్నా ఆయనకు [illegible] లేదు. ఈ దశలో బాబు ఢిల్లీకి వెళ్ళి, పార్లమెంటరీ పార్టీ నాయకత్వం స్వీకరిస్తే ఉపేంద్ర రాజ్యసభకే [illegible] అయ్యపురెడ్డి, సుబ్బారెడ్డి [illegible] వెంకటరత్నం వంటి తెలుగుదేశం ఎంపిలు [illegible] ముఖ్యమంత్రికి దూర దూరంగా తిరుగుతున్నారు. [illegible]

ఉపరాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మ



నూతన ఉపరాష్ట్రపతిగా మనరాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ శంకర్‌దయాళ్ శర్మ 3 తేది ప్రమాణం స్వీకరించారు.

[illegible] చంద్రబాబు ఢిల్లీ కాపురం ఉపకరిస్తుందని ఎన్టీఆర్ [illegible]

చంద్రబాబు స్థానంలో పార్టీ ప్రధాన

—కొరవ 12వ పేజీలో

ఎ. సి. ఒక్కడికే పునఃప్రవేశ ప్రాప్తం!

రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎంత గగ్గోలు పెట్టినప్పటికీ [illegible] [illegible] రెవిన్యూ మంత్రి [illegible] చంద్రశేఖరరెడ్డి [illegible] పార్టీకి

[illegible] ఇబ్బందు లెదురౌతున్నాయని మొరపెట్టుకున్నారు. [illegible]

రాజధాని వర్తమానం

[illegible] వుంటుందని

[illegible] విన్నవించుకున్నారు

అయితే ఒకసారి బయటకు పంపిన వారిని మళ్లీ దగ్గరకు తీస్తే పార్టీ- వారికి, వారి బెదిరింపులకు లొంగిపోయినట్లు ప్రజలలో అభిప్రాయమేర్పడుతుందని భయపడుతున్నారు నెల్లూరు జిల్లాలో ఈ నిర్ణయం తీసుకుంటే, అదే నిర్ణయాన్ని మిగతా అన్ని జిల్లాలకు వర్తింప చేయవలసివస్తుందని సందేహిస్తున్నారు.

అధిష్టానవర్గం ఎంత అయిష్టత వ్యక్తం చేసినా రెవిన్యూమంత్రి మాత్రం తన పట్టువదలడంలేదు [illegible] ఒక్క చంద్రశేఖరరెడ్డిని మాత్రం పార్టీలోకి

—కొరవ 12వ పేజీలో

తండ్రీ కొడుకుల అభినయం- ఎవరికోసం? ఎందుకోసం?

ముఖ్యమంత్రి జోక్యంతో రమేష్‌రెడ్డి, రెవిన్యూమంత్రి వివాదానికి తెరపడుతుం దని అనుకున్నారు; కానీ జిల్లాలో ఆ ఉద్రిక్తత తగ్గినట్లేలేదు. కారాలు మిరియాలు ఇంకా నూరుతూనే వున్నారు.

ఎన్టీరామారావు వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చి, కలిసి పనిచేసుకోమన్నారట. ఆయన రమేష్‌రెడ్డిని మందలించి, శ్రీనివాసులురెడ్డికి కొన్ని జాగ్రత్తలు చెప్పారని అంటారు. దానిని మంత్రి అనుచరులు చక్కగా వాయించుకుంటున్నారు. అదంతా ఒట్టిదే. రమేష్‌రెడ్డి తన ఫైళ్ళన్నీ చూపించి, పరిస్థితి విశదీకరించినతర్వాత, ఆయన రమేష్‌రెడ్డి తప్పేమీలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారని వీరి ప్రచారం చేసుకుంటున్నారు. ఇద్దరిలో ఎవరిమాట నమ్మాలో అర్థం కావడంలేదు.

ఈ సంగతటుంచితే, అసలు రాజీయే పెద్ద ప్రహసనమైపోయినట్టు కన్పిస్తూంది. రెవిన్యూ మంత్రి, రమేష్‌రెడ్డి తన కొడుకులాంటి వాడని ఒకవైపు చెప్తూనే అతని కొన్ని అదృశ్యహస్తాలు ఆడిస్తున్నాయని ఆరోపించారు. అదృశ్యహస్తం అంటే ఆనం వారని మంత్రిభావం. రమేష్‌రెడ్డి తనకు దక్కినవానికంటే, ఆనం వివేకానందరెడ్డితో చేతులు కలుపుతున్నాడన్న అనుమానమే మంత్రికి ఆగ్రహం కల్గించి వుంటుంది. సోమశిలలో పత్రికా విలేఖరుల దగ్గర అన్యాపదేశంగా ఇదే ప్రస్తావించారు.

ఈ ఆరోపణకు రమేష్‌రెడ్డి మరీ తీవ్రంగా ప్రతిస్పందించారు. తమవెనుక అదృశ్యహస్తమేదో వుందని అనిపిస్తున్నదని మంత్రిచేసిన ఆరోపణ అబద్ధమని పత్రికా విలేఖరుల సమావేశం పెట్టి మరీ ఖండించారు. ఆనం వారికి, అభిశంసన తీర్మానానికి ఏ విధమైన సంబంధం లేదని

రమేష్‌రెడ్డి రెవిన్యూ మంత్రి సంవాదం!

స్పష్టంగా చెప్పారు. పైగా రెడ్డిజిల్లా సమావేశం నోటీసులో ఆనం వర్గం కొన్ని ఒర్లు సంతకాలు కూడా చెయ్యలేదట.

వీరిద్దరూ ఒకవైపు ఇట్లా ఖండన మండనలు చేసుకుంటూ మరొకవంక తాము తండ్రీ కొడుకులమని అభినయించడం దేనికోసమో, ఎవరికోసమో అర్థం కావడంలేదు. ఎప్పుడూ లేనిది ఈసారి రమేష్‌రెడ్డి మంత్రి పర్యటన దివసమంతా వెంట తిరిగారు. తమిద్దరి మధ్య ఎటువంటి అభిప్రాయభేదాలు లేవని రమేష్‌రెడ్డి పదేపదే చెప్పారు. ప్రక్కరోజే ఈ పత్రికా విలేఖరుల సమావేశం!

ఒక్క రమేష్‌రెడ్డిగారు, జిల్లాలో ఏ తెలుగు నాయకుడూ శ్రీనివాసులురెడ్డి విశ్వసనీయతను తట్టుకోగల్గిన, సహించగల్గిన పరిస్థితిలో వున్నట్టు కన్పించడం లేదు. తెలుగు మహిళలను ఆదరించేయ కానికి ముఖ్యమంత్రి ప్రయత్నించేకొద్దీ అవి మరింత పుంజుకుంటున్నాయి. ఆనం రామనారాయణరెడ్డి మనసు చంపుకొని తన పక్షంకు వచ్చినా, వేదికపై కూడా నాలుగు మంచి మాటలు చెప్పినా

ప్రతీక్షణం

ప్రతి ప్రేమ వీక్షణము
ప్రణయార్ద్ర భావనము
మధుర రాగాలతో
మారోగు పాటైన

నా తలపుతలపుకో
రవళించు ఊహలకు
మెందిపోయిన కావ్య
మేమంది అవనిక!

నా కావ్యమింకనూ
బహుచిన్నదే గాని
అంతకన్నా గొప్ప
అవమాన మొకటుంది
సరికొత్త గీతాలు
విరచించలేకుంటి!

కలము నా కరములో
కవితలా కదలినా
నీదిర ప్రతీక్షణము
నిశ్వాసగదనాలు!

-కె. వి. నాగేశ్వరరావు

నేను

నేనొక చిరుదీపం
ఆటుపోటుల గాలివాటుల
కారిపోతు
గుడ్డిదీపం కాను
నేనొక వానచినుకు
చినుకు చినుకుగా వెల్లువై
ప్రళయ ఘోషగా
కదలి తరంగంలా ఎగస్తాను
నేనొక గడ్డిపోచ
వెంటనే విషవృక్షాలను
కూలదోసే
పోటుగాడు నౌతాను
నేనొక అగ్నికణం
పొగలు చిమ్మి, రగులుకొంటూ
సెగలు కక్కి
విస్ఫోటంలా పగిలిపోతాను

-మాడభూషి. సంపత్‌కుమార్

మంత్రి ఆనంవారిని నిందించడం మానక పోవడంతోనే పార్టీ మేధిపంచు కర్తవ్యం అభిగ్గతమౌతుంది! అయితే మంత్రి ఎన్ని బాణాలు విడిచినా, సాగాయి డబ్బుతో బిర్రు కట్టుకున్నారని వింతం వినా ఆనంవారు ఎందువల్లనో విని, సహిస్తున్నారు; రమేష్‌రెడ్డి యువో త్రేకంలో ప్రిస్పకొట్టున్నారు-అంతే తేడా! ✱

తరంగాలు

ఎవరీ నారాయణమ్మ?

మీరు గమనించారా, ఈ మధ్య నెల్లూరులో రాజకీయాకాశం ధమ ధకుమని ప్రకాశిస్తూంది; తళుక్ తళుక్ మని మెరుస్తోంది. ఏ మంత్రి వచ్చినా, ఏ మీటింగు జరిగినా ఖద్దరు చొక్కాలు, తనుపుగుడ్డల రెపరెపలు, పట్టుచీరల రొంపు పెరుగుతుంది మనం! ఆ కొరత ఇప్పుడు బాగా తీరిపోయింది.

నారాయణమ్మ ఒక- ఆమెలేని- ఆమె జోక్యంలేని, ఆమె ప్రత్యక్షం కాని, ఆమె ప్రస్తావనలేని, తెలుగుదేశం కార్యక్రమమే వుండడంలేదు రోజులో! మరీ మంత్రిగారికైతే కుడిభుజం లాగానో, ఎడమ కన్ను లాగానో, అంగరక్షకురాలిగానో కన్పిస్తున్నారామె. మంత్రి అతిథిభవనంలో వున్నంతసేపూ, అక్కడ హడావుడి, ఆర్భాటం అంతా ఆమెదేనట. ఆమె మన సుకు కష్టంకల్గితే మంత్రంతటివారూ కదలిపోతున్నారట. అధికార్లందరికీ ఆమె సుపరిచితమైపోయింది. కొందరు అధికార్లు ఆమెపేరు వింటేనే హడలిపోతుంటే, మరికొందరు ఆమె 'ప్రసన్నత'ను యథాశక్తి ప్రయత్నిస్తున్నట్టున్నారు.

రోజులో ఆమె ప్రమేయంలేని ప్రభుత్వ కార్యకలాపమే వున్నట్టులేదు. ప్రభుత్వ ఆస్పత్రులకు భోజనం సరఫరా కాంట్రాక్టు ఆమెదేనట; హరిజన హాస్టళ్ళకు ఉప్పు పప్పు పంచేది ఆమేనట; బిసి హాస్టళ్ళకు బియ్యం పంపేది ఆమేనట; మునిసిపాలిటీ సిబ్బందికి గుడ్డలు కుట్టించేది ఆమేనట. ఎక్కడ ఏ చిన్నపనికి కొందరు పిలవాలన్నా ముందు చెప్పి, అనుమతి తీసుకుంటున్నారట అధికార్లు. ఆమెకు నమ్మకమైతే కొందర్ని గిందర్ని తుంగలో తొక్కి పని అప్పచెప్పేయాల్సిందేనట.

ఈ రాజకీయ వ్యాపారం మరీ ఎంత విచ్చలవిడి అయిపోయిందంటే, పర్మిట్లు లేని రూట్లలో బస్సులు నడిపినా; టైమ్‌పర్మిట్లని వ్యాపారాలుచేసినా ఎవరూ ప్రశ్నించరాదనన్నంత పలుకుబడి సంపాదించుకున్నారని చెప్తున్నారు. పొదలకూరు కలువాయి మధ్య ఆమె బస్సు ఒకటి అనధికారికంగా తిరుగుతుంటే ఆర్టీసీ రెండుసార్లు పట్టుకుని కేసు పెట్టారట. దానికి ఆయమ్మ మంత్రిగారు

ఏమి నీ కండకావరం?

"'నా' నారాయణమ్మ 'నా' స్వంతమనిషని తెలిసీ బస్సు సీజు చేస్తావా? ఏమి నీ కండకావరం? నీకు నెల్లూరులో నూకలు చెల్లిపోయాయి. నేను మంత్రినై నాలుగేళ్ళయితే మీరంతా మూడుసార్లు వచ్చి పలకరించారు. అంత పొగరా నీకు, నీ అంతుచూస్తాను; వెళ్ళిపో!"

రెండువారాలక్రితం నెల్లూరు ఆర్టీసీ శ్రీ జయరామరెడ్డికి రెవిన్యూమంత్రిఇచ్చినవార్నింగ్ ఇది అట. అనుకోరా, తెలుగు ప్రభుత్వంలో తెలుగు మంత్రులు ఎంత గొప్పగా ప్రజాసేవ చేస్తున్నారో చూసి తరించండి!

బదిలీ ఉత్తర్వులతో శిక్షించారు. తెలుగుదేశంలో మరికొందరు ముఖ్యులు, మేనల్లుడు ఇది సబబు కాదని వారించినా వినలేదట. మంత్రిగారు వార్నింగ్ ఇచ్చిన మరునటిరోజే ఆర్టీసీ అధికారి ఉత్తర్వులు టైప్ అయిపోయాయి. ఆయన నెల్లూరుకువచ్చి ఒకటిన్నర సంవత్సరం కూడా కాలేదు. ఇంతలోనే బదిలీచేయడం ధర్మంకాదని రవాణా మంత్రి చెప్పినా శ్రీనివాసులురెడ్డి విన్పించుకోలేదట.

—కొరవ 8 వ పేజీలో

జమీన్‌రైతు

యాత్రలు దేనికి?

ఎన్టీరామారావు ప్రారంభించిన జన చైతన్య యాత్ర తెలుగు దేశం రాజకీయ జిమ్మిక్కులలో నూతనాధ్యాయంగా భావించవచ్చు. పథకాల అమలులో వైఫల్యంతో పాటు అవినీతి ఆరోపణల వర్షంలో తడిసి, మలినమైన పార్టీకి కొత్త ఇమేజ్ కల్పించడానికి ఎన్టీఆర్ పడుతున్న పాట్లలో ఇదీ ఒకటి.

నిజానికి ఇంత హఠాత్తుగా ఎన్టీఆర్ రాష్ట్ర పర్యటన పెట్టుకోవలసిన అవసరంలేదు; ఊరూరు హెలికాప్టరెక్కి తిరిగి, పత్రికలలో ఫుల్ పేజీల ప్రకటనలిచ్చి లక్షలు తగలేయాల్సిన అగత్యంలేదు! ఇది ఎన్నికల సమయమూ కాదు; ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి చూస్తేతప్ప పని జరగని విపత్కర పరిస్థితులూ ఏమీ నెలకొనిలేవు. కరువు అనేది ఒక సాకు మాత్రమే. ఇంతకంటే పెద్ద కరువులను గత నాలుగేళ్ళుగా రాష్ట్రం ఎదుర్కొన్నా, ఆయన ఇటువంటి పర్యటనలు చేయలేదు.

ఇటీవల కొంతకాలంగా తెలుగుదేశం ప్రభ వెలవెలపోవడం ప్రారంభమైంది. పెరుగుతున్న ధరలు; తరుగుతున్న ఉద్యోగావకాశాలు, విఫలమౌతున్న పథకాలు, ప్రణాళికలు; జీతాలు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపరిస్థితికి చేరుకున్న రాష్ట్ర ఖజానా; అదుపుతప్పిపోతున్న శాంతిభద్రతల పరిస్థితి; నక్సలైట్ల వీరవిహారం; బందిపోట్ల విశృంఖలత్వం; ప్రభుత్వ కార్యాలయాలలో అలసత్వం, లంచగొండితనం.... వీటన్నింటిని మించి తనమీద, తన మంత్రులమీద, తన అల్లుళ్ళమీద కుప్పతెప్పలుగా వచ్చిపడుతున్న అవినీతి ఆరోపణలు, బంధుప్రీతి వదంతులతో తెలుగుదేశం ప్రతిష్ఠ అధః పాతాళానికి క్రుంగిపోతున్నది! ప్రజలలో చులకన భావం ఏర్పడుతున్నది! దీన్ని పునరుద్ధరించుకోవడానికి ఎన్టీఆర్ తెలివిగా పన్నిన పథకమే జనచైతన్య యాత్ర!

రాజకీయాలలో తెలుగుదేశం ప్రవేశించిననాడే సిద్ధాంతాలు, విధానాల స్థానంలో వాగ్దానాలు, నినాదాలు చోటుచేసుకున్నాయి; రాష్ట్రము, ప్రజల భవిష్యత్తుకు దీర్ఘకాలిక ప్రణాళికలు వేయడం మాని తాత్కాలిక ప్రయోజనాలార్జించిపెట్టే పథకాలను అన్వేషిస్తున్నారు. ఓట్లకోసం వేసే తప్పగంతులకు కోట్లు ఖర్చుపెట్టి, ఉద్యోగుల జీతాలకోసం బ్యాంకులకు ప్రభుత్వాన్ని తనఖాపెట్టి అప్పు తెచ్చుకోవలసిన దుర్గతి తెచ్చుకున్నారు. ఆస్పత్రులలో ఫీజులు, ఇళ్ల స్థలాల అమ్మకాలవంటి పచ్చి వ్యాపార దృక్పథంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు; మట్టిమీద, రాళ్ళమీద, నీళ్ళమీద కూడా పన్నులు వేసి ప్రజలను పీడిస్తున్నారు; రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారు.

అయితే ఈ తప్పులన్నింటినీ తన పర్యటనలతో, నెత్తురుడికించే ఉపన్యాసాలతో, డైలాగులతో కప్పిపెట్టగలనని ఎన్టీఆర్ భావిస్తున్నట్టుంది. ఎవరో ఒక ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసినంతమాత్రాన తన అల్లుళ్ళు రాష్ట్రాన్ని కొల్లగొడుతున్న తీరు గురించి ప్రజలలో ప్రచారంలో వున్న కథలను మరిపించగలనని ఆయన భ్రమపడుతున్నట్టుంది. సహపంక్తి భోజనాలద్వారా నీరుకొండ, దొంతలి వంటి హరిజనులపై అత్యాచారాల సంఘటనలను జనం స్మృతిపథం నుంచి చెరిపేయగలమని ఊహిస్తున్నట్లున్నది.

రాజకీయాలలో ఎన్టీరామారావు ప్రమాదకరమైన సాంప్రదాయాలను ప్రవేశపెడుతున్నారు. ప్రజలకు మేలుచేసే ఆలోచనలు మాని, మాయచేసి పార్టీ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ఈ రకమైన ధోరణులు రాష్ట్ర భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు వంటివి, ప్రజలు అప్రమత్తులై ఎన్టీఆర్ పన్నే పన్నాగాల వలలో పడకుండా వుండడం అవసరం.

ఒక ముఖ్యమంత్రి రాష్ట్ర పర్యటన చేస్తుంటే తప్పుపట్టడం మా అభిమతంకాదు. ఆయనకు అందుకు పూర్తి స్వేచ్ఛవుంది. అయితే ప్రజలను మోసగించే వుద్దేశ్యంతో, నిజాలను కప్పిపెట్టే దురాలోచనతో వస్తేమాత్రం నిలదీయవలసిన బాధ్యత ప్రజలమీద వుంటుంది.

జమీన్‌రైతు

3.9.1937

లఘు విమర్శలు

జాబిలీ అనుపత్రి క్రొత్త డాక్టరమ్మ ధార్జీలు తీసుకుంటున్న నాల్గురోజులూ దూప్లికేటు తాళాలు అడిగితే ప్రతివారూ లేదన్నారట. ధార్జీ అంతా తీసుకున్న తర్వాత మిస్సైఫ్ తెచ్చియిచ్చిందట. జాబిలీ అనుపత్రినిగురించి విచిత్రవిచిత్రాలు బయటకొస్తున్నాయి. సమగ్రమైన విచారణ ఆవశ్యకరం. ఇందునుగురించి కాంగ్రేసు విజిలెన్సు కమిటీవారుకూడా అనుపత్రికుళ్ళంతా కుంకుడువ్రేళ్ళతో బయటపెట్టాలి.

o o o

వేణుగోపాలస్వామి దేవాలయ ట్రస్టీలారా! మొన్న ఆదివారంనాడు ఉభయకర్తలు రాకముందే అంతా ముగించేసారటనే ఇది మీకు తెలిసి జరిగిందా తెలియక జరిగిందా? ఉభయకర్తలు ఇన్ని గంటలకు మించకూడదని ప్రకటిస్తే బంకమీదటన్నా ఉభయకర్తలకు డిస్ అపాయింటుమెంటు, మీపై అపనిందలు తప్పి

పోతాయి.

మంత్రిగారు జైలు అన్నము రుచి చూచుట

న్యాయస్థానములు, జైళ్ళ మంత్రిగారు గౌ॥ శ్రీ॥ రామకామేశంగారు రాజమంత్రికి 28 తేదిన వెళ్ళినపుడు ఆకస్మాత్తుగా నోటీసు లేకుండా సెంట్రలుజైలుకు వెళ్లి తనిఖీ చేసిరి. భోజనశాలను పరికించి అక్కడ సిద్ధపరచబడియుండిన అన్నము వగైరా లను రుచిచూచిరి.

50 ఏళ్ల క్రితం ఈవారం

నెల్లూరు ముచ్చటు

నెల్లూరుజిల్లాకు "రావ్‌సాహెబ్" బిరుదు అచ్చిరావట్లుంది చూస్తే. డాక్టరు మన్నెం శేషారెడ్డి, అనం సుబ్బరామిరెడ్డి, వెన్నెలకంటి కృష్ణస్వామిరావు, బాడయ్యనాయుడు గార్లను పదవులతోపాటు ఐశ్వర్యంతా ఇహలోక వాసనలు కుదముట్టించి పరలోకానికి దారి చూపింది; అన్నదేవుల గోవిందరెడ్డి పాణకా వీరారెడ్డి గార్లను యూనియన్‌బోర్డు అధ్యక్ష పదవిని లాగింది; వవ్వేటి విశ్వనాథరావు గారిని తద్దిక ప్రాసిక్యూటరు గద్దెమీద కెక్కించి లోళ్ళా బోసింది; మా అబ్బాయినాయుడు ఎం. ఏ. గారిని అందలం ఎక్కనూ ఎక్కించింది, బగ్గర్ తోయనూ తోసింది. ఆర్థిక, రాజకీయంగా, ఈలాంటి పోల్‌గేట్లు నెల్లూరువారికి ఈమెందుకంత ట్రయత్నిస్తున్నారట రాచపూడి రామలింగారెడ్డిగారూ! జాగ్రత్త! ఆలోచించి ఆరోహించండి దేనికైనా మంచిది.

o o o

కాంగ్రేసు ప్రెసిడెంటుగారూ! తాము జిల్లాలో నాలుగు మూలలా తిరిగి తిరిగి సభ్యుల్ని చేర్పించే ప్రయత్నం చేయకుండా ఇంకా కోర్టును పట్టుకునే ఊగులాడుతుంటే ఎలా నడుస్తుంది కాంగ్రేసు రథం? మీ వాగ్దానప్రకారం కోర్టును కాలితేసి ట్రంకురోడ్డు మీరకు ఎప్పుడొస్తారో చెప్పండి? మరొకమాట- ఉపాధ్యక్ష ప్రెసిడెంటు గిరిని గూడ దయచేసి మరొక యోగ్యుడైన వ్యక్తికి ఒప్పజెప్పి ట్రాన్సుఫరు దస్తావేజు వ్రాయించి ఇవ్వండి. రెండు అధ్యక్ష స్థానాల మీ స్వాధీనంలో వుండడానికి సివిలు ప్రాసీజరు కోడు మాత్రం అంగీకరిస్తుందా?

సర్వోదయలో లెక్చరర్ల వెట్టిచాకిరీ

నెల్లూరు సర్వోదయ కాలేజీలో 15 మంది లెక్చరర్లచేత పాలకవర్గం వెట్టిచాకిరీ చేయించుకుంటున్నది. నాలుగు నాలుగేళ్లనుంచి పార్టుటైం లెక్చరర్లుగా మమ్మల్ని వాడుకుంటున్నారు. గంటకు రు 10లు ఇస్తామని చెప్పారు. కానీ ఏడాది చివర ఇవ్వవలసినదానిలో పాతిక వంతు మాత్రమే చేతిలో పెట్టి కాలయాపన చేస్తున్నారు. నెలకు 600 రూపాయల జీతం ఇవ్వమని ఎన్నిసార్లు మొర పెట్టుకున్నాం. అతికష్టంమీద రు 450లకు ఒప్పుకున్నారు. ఇది చాలదని, ఇంత తక్కువ జీతంతో కాపురాలు చేయడం దుర్లభమనిచెప్తే మమ్మల్ని తీసేస్తామని బెదిరిస్తున్నారు.

కాలేజీలోని 8 ఇంటర్మీడియెట్ తరగతుల్లో 650 మంది విద్యార్థులున్నారు. వీరు లక్ష 60 వేలకు పైబడి జీతాలు కడుతున్నారు. ఐదంతా యాజమాన్యానికి చెందేదే! ఇందులో రు 800 లు మాత్రమే మేమడిగేది! రెగ్యులర్ లెక్చరర్లకు రు 2500 ల జీతం ఇస్తూ, వారితో సమానంగా పనిచేస్తున్న మా కడుపులు కొట్టడం న్యాయమా? ఒకటిన్నర సంవత్సరం నుంచి జీతాలివ్వకుండా, అదేమని అడిగినందుకు మమ్మల్ని పెరికేయాలని చూడడం ధర్మమా?

కాలేజి పాలకవర్గం ఇంత కర్కశంగా వ్యవహరిస్తే న్యాయం కోసం మేము నిరాహార దీక్షలకైనా సిద్ధం కావలసివస్తుందని హెచ్చరిస్తున్నాము.

-ఒక లెక్చరర్

సినిమా సమీక్షలు

జమీన్‌రైతులో శ్రీ గిద్దలూరు గోపాలరావు వ్రాస్తున్న సినిమా సమీక్షలు చాలా గొప్పగా, నద్విమర్శనాత్మకంగా వున్నాయి. వారి శైలి నన్ను అమితంగా ఆకట్టుకొంటూంది.

మద్రాసు -ఎస్. రవికుమార్

లారీస్టాండు ఏమైంది?

లారీల విచ్చలవిడితో నెల్లూరు ట్రాఫిక్‌కు ఎదురౌతున్న బాధలు అన్నిఇన్నికావు. వందల సంఖ్యలో లారీలు ఎక్కడంటే అక్కడ ఆగి రాకపోకలకు తీవ్రమైన అసౌకర్యం కల్పిస్తున్నాయి. మరీ జేమ్సుగార్డన్, స్టోన్‌హౌస్‌పేట ప్రాంతాలలో పీటవేసి వడిరోడ్లనే ఆపుతున్నారు. వాటి రిపేర్లూ అక్కడే. ఆ రణగొణ ధ్వనులతో ఆ ప్రాంతంలో నివసించేవారి చెవులు దిమ్మెక్కిపోతున్నాయి.



ఈ పీడ తొలగించడానికి హెచ్. కె. బాబు డి. ఆర్. ఒ. గా వుండగా పెన్నా ఆనకట్టకు దక్షిణంగా కొంత స్థలాన్ని కేటాయించి గుడిశెలు పీకించి, లారీ స్టాండు నెలకొల్పారు. అయితే ఎన్నేళ్ళు గడిచినా దాన్ని లారీ యజమానులు వినియోగించడమేలేదు. మునిసిపల్ అధికార్లు, పోలీసులు కలిసి రోడ్లనుంచి లారీలను ఈ స్టాండుకు తరలించరాదా!

-ఎం. లక్ష్మణకుమారరెడ్డి

హైదరాబాదు

ఎందుకీ సైకిల్ స్టాండు?

గాంధీబొమ్మదగ్గర ట్రంకురోడ్డు మొగదాలలో ఒక సైకిల్‌స్టాండు వుంది. కానీ అందులో ఒక్క సైకిల్ పెట్టడానికి చోటు వుండదు. కొన్నాళ్ళు బొంతాయల వ్యాపారులు, ఇప్పుడు పూలమొక్కల అమ్మకందార్లు దాన్ని ఆక్రమించేసివున్నారు. సైకిళ్ళసంగతి దేవుడెరుగు, ఈ మొక్కలు రోడ్డునూ ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తున్నాయి. మునిసిపల్ అధికారుల కళ్ళు ఇక్కడకొచ్చేసరికి మూతపడిపోతున్నాయా?

నెల్లూరు ఎస్. రామారావు

ఎందుకీ హైస్కూళ్లు?

నెల్లూరులో జిల్లాపరిషత్ ప్రారం

—కొరవ 10 వ పేజీలో

వీధికొక్క వినాయకుడు- వెగటుకల్గించే వినోదాలు!

నెల్లూరీయులకు ఏదిపట్టినా వేలం వెర్రే! వీధిలోని వ్యాపారమైనా, వినాయకుడి ఊరేగింపులైనా నేటి ఈ ఊళ్లలో, ఒక్కో పనికి ఇంత ఇంత గుంపులు. ఉత్సాహంగా వినాయకుణ్ని వీధుల్లో ఊరేగించే పోటీలు. రికార్డు డాన్సుల పోటీలతో వినోదించడం, త్రాగి త్రెక్కించి, బొట్టు పెట్టి, ఊరేగింపులతో మజా మజా ఖుషీ ఖుషీ చేసిపారేశారు. ఈ వినాయకుడికి కళ్లు వెర్రెత్తించే దృశ్యాలు ఎన్నో: ఇంద్రసభలో కూడా ఇంత వైభవం ఉండదేమో ఈ ఏకదంతుని ఊరేగింపు!

వినాయకుడు లేని వీధే కన్పించలేదు ఈ వారం దినాల్లో! పొగతోట, రామలింగాపురం, చాకలివీధి, కాపువీధి, ట్రంకురోడ్డు, స్టోన్‌హౌస్‌పేట వంటి ప్రాంతాలలో అయితే పోటీలు పడి మరీ అంగరంగ వైభవంగా వినాయకుడి తిరునాళ్లు జరిపారు. అంగళ్ళ పైబడి, చందాలు పీకించి ముడుపులు దండుకొని గల్లిన కుర్రకారు గుంపులుగా కొండంత బొమ్మలు వేసి గణపతిని ఘనంగా పూజిస్తే; చిల్లరదుబ్బులు తప్ప నోట్లురాలని పిల్లలు మాత్రం బుల్లి వినాయకులతో సరిపెట్టుకున్నారు. వారు రికార్డుడాన్సుల తో మొదలుపెట్టి రంగుల సినిమాల వరకు ప్రదర్శించి ఆహ్వానించిరి. వీడియో చిత్రాలు వేసి తృప్తిపడ్డారు. వారు త్రమ్ముకొని రంగులనీళ్ళు చిమ్మి, ప్రధాన వీధుల్లో కూడా ట్రాఫిక్‌ను నిలిపివేసి, వెగటుపుట్టిస్తే; వీరు ఉడుకు భక్తిగా చిందులతో కోడను తడిపి తమ భక్తి ప్రదర్శించారు.

ఈ పోటాపోటీలలో తొనంతా మూతు

వేలం వెర్రి!

రోజులపాటు మార్మోగిపోయింది. రాత్రి పగలు విరామంలేని మైకుల హోరుతో చెవులు దిమ్మెక్కిపోయాయి. నిమజ్జనోత్సవం ఇంకా పెద్ద ప్రహసనం. సింహపురి గణేశ నిమజ్జన సమితి పేరుతో బి.జె.పి., ఆర్.ఎస్.ఎస్.లు పెద్ద ఊరేగింపు నిర్వహించాయి. మైలు పొడవున ట్రాక్టర్లు, మధ్యమధ్యలో మేళతాళాలు, కీలుగుర్రాలు, కొట్లు.... వీటన్నిటినీ మించి వినాయకుడి భక్తిని ప్రబోధిస్తూ ట్రాక్టర్‌మీదనుంచే ఉపన్యాసాలు! పోలీసులు ఆపదలెందుకు అనుమతించారో, వింటూ ఎట్లా ఊర్కున్నారోగాని మత మౌఢ్యాన్ని రెచ్చగొట్టేవిధంగా సాగింది ఆ ఉపన్యాసం! ఎక్కడెక్కడో హిందువులపై జరిగే అత్యాచారాలను ప్రస్తావిస్తూ, సమైక్యతను ప్రబోధిస్తూ జరిగిన ఈ ఉపన్యాసం లేకుంటే ఊరేగింపు అంతా బాగాపుండేది!

ఉత్సవ సమితితో నిమిత్తం లేకుండా మరికొన్ని విడివిడి ఊరేగింపులుకూడా అట్టహాసంగానే జరిగాయి. ప్రజలలో భక్తి వుంటే తప్పులేదుగాని దాన్ని ఇంత విపులంగా ప్రదర్శించడం అవసరమంటారా?

ఆర్. టి. సి. ధర్నా

ఆకస్మికంగా వచ్చి తమ సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా నెల్లూరు డివిజన్ ఆర్.టి.సి. కార్మికులు మొన్న 24వతేది డివిజన్ల ఆఫీసులముందు ధర్నా చేశారు. ధర్నాలో నెల్లూరు డిపోలు, గూడూరు, కావలి ఆత్మకూరు, వెంకటగిరి, రాపూరు డిపోల కార్మికులు పాల్గొన్నారు. నెల్లూరు డివిజన్ ఎంప్లాయీస్ యూనియన్ వైస్‌ఛెర్మన్ శ్రీ పి. మురళీధరరావు ధర్నా ప్రారంభించారు. అక్రమ బదిలీలను ఆపేయాలని, అన్యాయంగా కార్మికులను తీసేరాదని, ఇంక్రిమెంట్స్ వెంటనే ఇవ్వాలని విక్రమ సింహపురి యూనియన్ ఛెర్మన్ శ్రీ వత్తనూడి సుబ్బారావు కోరారు. డివిజన్ సహాయ కార్యదర్శి శ్రీ బి.వి. ... నెల్లూరు డివిజన్ కార్యదర్శి శ్రీ ఎస్. వి. రామయ్య, ఇతర కార్మిక నాయకులు మాట్లాడారు.

నిరశన

వైపూర్‌లోని నరబ్యారంలో దేశా

నెల్లూరు సంగతులు

లయంలోకి హరిజనులను రానివ్వనందుకు నిరసనగా నెల్లూరులో మొన్న 25వ తేది ఒక నిరాహారదీక్ష జరిగింది. నెల్లూరు జిల్లా హరిజనసేవాసంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం దగ్గర జరిగిన ఈ దీక్షలో జి. వ. మాజీ ఛేర్మన్ శ్రీ ఒరేపల్లి వెంకటసుబ్బయ్య, శ్రీ ఒద్దిపూడి సంజీవయ్య, జిల్లా దేవాదాయ ధర్మాదాయ కమిటీ అధ్యక్షులు శ్రీ దేవిరెడ్డి కోదండరామిరెడ్డి, సేవా సంఘం కార్యకర్త శ్రీ పి. రామమూర్తి, నెల్లూరు టౌన్ పౌర సమితి సభ్యులు శ్రీ దంంచర్ల వెంకయ్య, జిల్లా యాదవ సేవాసంఘం సభ్యులు శ్రీ గునిశెట్టి

—కొరవ 8వ పేజీలో

మంచి నాటిక పంచకం- పురాణ లీలాష్టకము!

[రచన: బి. ఎల్. ఎన్. ఆచార్య ప్రకటన: పి. లక్ష్మీకాంతమ్మ, త్యాగరాయ నగర్, మద్రాసు - 17. వెల: 12 రూపాయలు.]

ఇందు రంగస్థలానుకూల నాటికలు, ఏకాంకికలు, ఏకపాత్రాభినయాలు పొందుపరచబడినవి. 1) పరికొత్త అటుకులు, 2) మహిషాసురమర్దని, 3) శ్రీ పరావతరణము, 4) ధర్మనిర్వహణము, 5) అర్ధనారీశ్వర, 6) గీతాచార్య, అనునవియందు 5 నాటికలుగా ఏకపాత్రాభినయములుగా రచింపబడినవి 'బహుజనపల్లి, లక్ష్మీనరసింహాచార్యులు' అనురచి, నటుడు, దర్శకుడు అగుటచే పౌరాణిక కథలను, ప్రదర్శనానుకూలముగా సరళమైన సంభాషణలతో, సరసముగా రచించినారు. ఇందలి నాటికలన్నియు శ్రీ ఆచార్యులుగారి దర్శకత్వంలో పలు నగరములందు ప్రదర్శింపబడి ప్రఖ్యాతి చెందినట్టివే! ప్రఖ్యాత కవి పండితులు డాక్టరు దాశరథి, డాక్టరు నండూరి రామకృష్ణమాచార్య, ఈ గ్రంథానికి ఆశంసనం, అభినందనం వ్రాశారు. శ్రీ ఆచార్యగారి బహుముఖ ప్రతిభను ప్రశంసించారు.

'సరికొత్త అటుకులు' అను నాటిక రచయిత యొక్క ఊహకల్పనమే! కుచేలుడిచ్చిన అటుకులను శ్రీకృష్ణుడు తిని సర్వసంపదలను ఇచ్చిన కథాకృతి కథగా రూపొందింపబడినది. ఇందు కుచేలుని భక్తి, రమణీయముగా చిత్రింపబడినది. కలిమిలోగాని, లేమిలోగాని, భగవానుని మరువకుండుటయే భక్తుని ధర్మమని కవి చమత్కారకల్పనతో ఈనాటికను రచించెను. ఇది రెండంకముల పౌరాణికనాటిక.

రెండవది 'మహిషాసురమర్దని' అనునది ఇందలి కథ దేవీభాగవతం మార్కండేయ పురాణం, లలితా సహస్రనామ వ్యాఖ్యానము ఆధారంగా రూపొందింపబడినది. ప్రదర్శనానుకూలమగు మార్పులతో 9 రంగములుగా విభక్తమై రచింపబడినది.

మూడవది 'శ్రీపరావతరణము' అనునది. ఇందలి కథ తిరుప్పావై అవతరణ సంబంధించినది. తిరుప్పావులోని భావాలను స్వీకరించి రచయిత శ్రీపరావతరణమని పేరు పెట్టినారు. ఇందులో విష్ణుచిత్తునికి తోటలో దొరికిన బిడ్డ ఆండాళమ్మ ఆమె దివ్యప్రేమ ప్రతను

గ్రంథ సమీక్ష

శ్రీ సురభి నరసింహం

ఆచరిస్తూ, విల్లిపుత్తూరులోని వటపత్రశాయిని శ్రీకృష్ణునిగ భావించి, జగతి కలుషితంటూ, తిరుప్పావును రచించినది. తిరుప్పావు అనగా శ్రీవ్రతమని అర్థము. ఈ తిరుప్పావును ప్రతిదినం పఠిస్తే కోరికలు తీరుతాయని, కన్నెలకు కోరిన వరుడు లభిస్తాడని శ్రీ వైష్ణవుల కు నమ్మకం. ఈ కథ ఆముక్తమాల్యదలో కలదు దీనిని రచయిత నాటికగా రచించి ధన్యతనొందెను.

నాల్గవది 'ధర్మనిర్వహణము' ఇందు కృష్ణ, ఇంద్ర, కర్ణులు, ధర్మబద్ధముగా తమ విధ్యుక్త ధర్మమును నెరవేర్చుదురు. ఈ ముగ్గురి సంభాషణలతో నడచిన ఈ నాటిక, రసవత్తరముగ, ధర్మప్రబోధముగా రచింపబడినది. కర్ణుని దానశక్తి, శ్రీకృష్ణుని రాజనీతి, ఇంద్రుని కపటయుక్తి ఇందు ఇతివృత్తముగా చిత్రింపబడినవి.

అయిదవ నాటిక 'అర్ధనారీశ్వర' అనునది ఇది సంగీత రూపకముగా రచింపబడినది. వివిధ పురాణ కథలను పరిశోధించి రచయిత 'అర్ధనారీశ్వర'

—కొరవ 11వ పేజీలో

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ నెల్లూరు.

నంబరు 3215/ఇ 2/85 27-8-87 తేది

ఈ దిగువ మార్గములలో పాలను రవాణాచేయుటకు లారీ వాహనము గల యజమానుల నుండి ఒక సంవత్సరమునకు సీల్డువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నం.	పాల రవాణా రూటుపేరు	వాహనము కెపాసిటీ	రోజు షుమారు దూరము
1)	వెంకటగిరి-రాపూరు	3 to 4 టన్నులు	139 కి.మీ.
2)	నెల్లూరు టౌన్ డిస్ట్రిబ్యూషన్ (అమ్మకపు పాలు)	9 టన్నులు	118 ,,

1. టెండరు షెడ్యూలు ధర రు. 21-45 చెల్లించి, జనరలు మేనేజరు, ఏ.పి. డెయిరీ డెవలప్‌మెంటు కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ నెల్లూరు వారి కార్యాలయము నుండి 10-9-87 తేది మధ్యాహ్నం 1 గంట వరకు షెడ్యూలు పొందవచ్చును. సీల్డు టెండరుకు అదేరోజున అనగా 10-9-87న మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించి అదే రోజు సాయంత్రము 4 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

2 టెండరులలో పాల్గొనువారు వరుస నంబరు 1వ రూటుకు రు. 3000/- రెండవ రూటుకు రు. 5000/- ధరావత్తును మేనేజింగ్ డైరెక్టర్, ఎ.పి.డి.డి.సి.ఎఫ్. లిమిటెడ్ హైదరాబాదు వారి పేరుతో నెల్లూరులో చెల్లించునట్లు డ్రాఫ్టును తీసుకొని టెండరు షెడ్యూలుకు జతపరచి సీల్డు కవరు సమర్పించవలయును.

3 టెండరుదారు 1977వ సంవత్సరము అంతకంటె పిదప తయారైన లారీలు / వ్యానులు మాత్రమే కలిగియుండవలయును, టెండర్లు తెరచు సమయమునందు 'సి' బుక్కును చూపవలెను. ఏ కారణం చూపకనే టెండరు నిరాకరించుటకు వాయిదా వేయుటకు రద్దుచేయుటకు జనరలు మేనేజరు, నెల్లూరు మిల్క్ ఫెడ్ వారికి సర్వహక్కులు గలవు.

4. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

జాయింటు డైరెక్టరు
నెల్లూరు మిల్క్ ఫెడ్-నెల్లూరు

ఏనాటికల సోమశిల - నేటికి నిజమైంది!

తారకరామ ప్రసాదితవరం!

మంత్రిద్వయం జలపూజ

రండి జనులారా, భలేమంచి చౌకబేరం!

కావలిలో పంతుళ్ల పోస్టుల వేలం!

జిల్లా వార్తలు

నెల్లూరు వార్తావళి

విలేఖరుడు

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ... 14వ తేది నెల్లూరు రానున్నారు ... [illegible]

జనార్దనరెడ్డి

మాజీమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి 3 తేది నెల్లూరు వచ్చారు ... [illegible]

తండ్రుల సర్దుబాటు-తనయుల కీచులాట!

[illegible]

జిపలో గోల్మాల్ ఛైర్మన్ ధృవీకరణ

[illegible]

ఎమ్మెల్యేతో ఇంజనీరు వాగ్వివాదం

నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ సుబ్బారెడ్డి, మునిసిపల్ ఇంజనీరు శ్రీ ... రెడ్డి మధ్య తీవ్రతరమైన మాటల యుద్ధం జరుగుతున్నది ... [illegible]

అల్లం రాధయ్యకు జీవిత ఖైదు

[illegible]

జనరల్ మేనేజర్

[illegible]

జన విజ్ఞాన యాత్ర

[illegible]

బి జె పి కి రాజీనామా

[illegible]

స్టేట్ బ్యాంక్ సమావేశం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ... [illegible]

సిపిఎం హత్యాయత్నం

[illegible]

నెల్లూరీయుడికి డాక్టరేట్

[illegible] ... 'పొలిటికల్ సైన్స్' లో డాక్టరేట్ ప్రసాదించింది ... [illegible]

—కొరవ 7 వ పేజీలో

అడ్డంకి ప్రిం. డిం. మేం. కోర్టులో

O. S. 404/1986

M/S. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ADB) [illegible] -ప్రతివాదులు

To.

4. [illegible] (DMC)

[illegible] 1987 [illegible] 10 గంటలకు [illegible]

[illegible] అడ్వకేట్

కోవూరు సబ్ జడ్జివారి కోర్టులో

E. P. 107/86

N. O. S. 26/82

Kumar Trading Company Stonehousepet, Nellore- Rep. by Partners [illegible] -D.H.Rs.

Vs.

[illegible] J.D.R.

J.D.R. [illegible] E, P, [illegible] 20-10-87 తేది పగలు బహిరంగ [illegible]

[illegible] Ward No. 3. Water tank వద్ద Door No. 3-1-70. Asst. No. 1215 [illegible] 5 [illegible] 33.45 [illegible]

D. H. R. క్రయం రు. 6000/-

అమీనా క్రయం రు. 9000/-

[illegible] అడ్వకేటు.

కావలి P.D.M. వారి కోర్టులో

E. P. No. 5/87

S. C. No, 4/82

[illegible] ట్రేడింగ్ కంపెనీ, కావలి. Rep. by [illegible] -DHR /వాది

Vs

[illegible] JDR/ప్రతివాది

JDR [illegible]

[illegible] E.P. [illegible] JDR [illegible] 13-10-87 [illegible] JDR [illegible] 10 గంటలకు [illegible]

[illegible]

DHR అడ్వకేటు, కావలి.

నెల్లూరు ముచ్చట్లు

([illegible])

ఉపయచ్చి, [illegible] ప్రకటించడంతో ఆ ముగ్గురూ పారిపోయారట. మరి పటిరోజు [illegible] అరెస్టు చేస్తున్నారు.

గ్రామ రాజకీయాలలో చంద్రశేఖర రెడ్డికి, [illegible] మధ్య కీచులాటలు చాలాకాలం నుండి జరుగుతున్నాయి. వాటి ఫలితమే కావచ్చు, ఐవి చంద్రశేఖరరెడ్డి ప్రస్తుతం తెలుగు దేశంలో వున్నారు.

రొట్టెల పండుగ

నెల్లూరు [illegible] దర్గాలో అట్టహాసంగా, [illegible] జనంతో జరిగే రొట్టెల పండుగ 7 తేది జరుగును. జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ [illegible] తెలియజేస్తున్నారు.

జన్మదినం

నెల్లూరు, విద్యాభారతి మాంటిస్సోరి స్కూళ్ళ యాజమాన్యం డాక్టర్ మరియా మాంటిస్సోరి జన్మదినోత్సవాన్ని 31 తేది టౌన్ హాల్ రీడింగు రూంలో జరిపింది. మద్రాసుకు చెందిన విద్యావేత్త శ్రీమతి [illegible] ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ టి. వి. రావు స్వాగత వందనాలు చెప్పారు.

భాగవత సప్తాహం

శ్రీరామ సేవా సమితి [illegible] వారం రోజులపాటు టౌన్ హాలులో భాగవత సప్తాహం నిర్వహించింది. శ్రీ యల్లంరాజు శ్రీనివాసరావుగారు భాగవత మాధుర్యాన్ని తన అసాధారణ వాగ్ధాటితో నెల్లూరీయులకు వివరించి చెప్పారు. నిర్వాహకుడు శ్రీ నరసింహారావు (శారదాకుమార్) అందరికీ ధన్యవాదాలు చెప్తున్నారు.

టీచర్లపై సాధింపు

నెల్లూరు మండలాధ్యక్షుడు టీచర్లను సతాయిస్తున్నారని రెండువారాలక్రితం మేము ప్రచురించిన వార్తకు [illegible] కొందరు టీచర్లపై సాధింపు [illegible] ఈ వార్త ఉద్యోగార్థి [illegible] అయన [illegible].

ఉద్యో. మండలాధికా. తమ ఖ్యాతి గ్రామగ్రామాన ప్రాకిపోయింది, [illegible] ఏమి లాభం? [illegible]!

సాయిబాబా స్టే

8 తేది జరగవలసియున్న సాయిబాబా మందిరం సర్వసభ్య సమావేశం నిలిపి వేయాలని హైకోర్టు ఆదేశించింది. సమావేశం చెల్లదని కమిటీ అధ్యక్షుడు శ్రీ అన్నమేటి వెలుగోటి పై కొందరు సభ్యులు కోర్టుకు వెళ్లడంతో, ఇంజక్షన్ ఉత్తర్వులు జారీచేశారు.

లయన్స్ క్లబ్

నెల్లూరు లయన్స్ క్లబ్ 1 తేది ఉపాధ్యాయ దినోత్సవం జరిపింది. మద్రాసు స్టేట్ బ్యాంక్ ఆఫీసర్ల సంఘం కాలేజి ప్రిన్సిపల్ శ్రీ వి డి జాన్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రిటైర్డ్ టీచర్లు శ్రీమతి పి. సావిత్రిదేవి శ్రీ వి. రామకృష్ణయ్య శ్రీ ఎ సుబ్బానాయుడులను సన్మానించారు. అధ్యక్షుడు శ్రీ టి. వి. సత్యారావు, కార్యదర్శి శ్రీ పి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నీటిమట్టం

నెల్లూరు ఆనకట్టపై	0.4 అ.
సంగం ఆనకట్టపైన	1.0 అ.
కలిగిరి [illegible] జలాశయం	19.75 అ.
సర్వేపల్లి జలాశయం	4.1 అ.
నెల్లూరు చెరువు	13.3 అ.
జాఫర్‌సాహెబ్ కాల్వ	425 క్యూ.
సర్వేపల్లి కాల్వ	710 ,,

నెల్లూరు బజారు

మొలగొలుకు (9872)	1800-00
ఐ ఆర్. 20	1800-00
2508	1650-00

ఉద్యా. ఇంటికి విరాళాల వరద

[illegible] 'జమీన్‌రైతు' చేసిన విజ్ఞప్తికి స్పందించి ఎందరో మహనీయులు విరాళాలు ప్రకటించారు. 10 వేల రూపాయలని లక్ష్యంగా పెట్టుకుంటే రు. 11095లు [illegible].

[illegible] గోవిందరెడ్డి రూ 2500 లు	
[illegible]	2000
[illegible] మల్లికార్జున[illegible]	1000
[illegible] రామయ్య	1000
[illegible]	500
[illegible]	500
శ్రీమతి [illegible] (మద్రాసు)	500
పి వి రమణారెడ్డి	250
[illegible] రమణయ్య	250
[illegible] వెంకటేశ్వర్లు	250
[illegible]	250
పి శ్రీనివాసులు (హోటల్)	200
[illegible] మల్లారెడ్డి	200
[illegible] రంగనాథం	200
[illegible] (సింగరాయకొండ)	200
[illegible]	116
వి [illegible]	116
ఎం. రామచంద్ర ప్రసాద్	116
[illegible]	116
ఎం. సుందర[illegible]	101
నెల్లూరు శ్రీరామమూర్తి	100
[illegible] వెంకటరెడ్డి	100
[illegible]	100
[illegible] రామచంద్రయ్య	100
టి. రామమూర్తి	100
పి రామశేషారెడ్డి	100
[illegible]	50
డాక్టర్ పి.చంద్రశేఖరం(మద్రాసు)	50
పి. [illegible]నాయుడు	20
ఎం ఎ. [illegible]	
[illegible] మిత్రుడు	10

దాతలందరికీ మా కృతజ్ఞతలు

జాగ్రత్త

[illegible]

— పెద్దలు —

నెల్లూరు [illegible] డిస్ట్రిక్ట్ [illegible]

సర్వే నం	వివరము	సర్వే నం.	పూర్తి విస్తీర్ణం	విక్రయించిన విస్తీర్ణం
125	మాగాణి	166-1	1-83	0-63
—	—	180-2	0-91	0-39
168	,,	180-5	0-09	0-$1\frac{1}{2}$
187	,,	165-6	0-30	0-30
241	,,	166-2	0-47	0-47
393	,,	163-1	3-31	2-73
		-2	1-43	
		164-1	2-43	2-43
		-2	1-62	1-62
				8-48$\frac{1}{2}$

(ఎకరముల [illegible] ఎకరముల [illegible] సెంట్లుగల భూములు.)

వాడా రామసుబ్బారెడ్డి
నెల్లూరు.

శివారెడ్డి హస్యాలు

జి. కె. రెడ్డి

[illegible]
[illegible] అగ్రగామి
[illegible]
కే. శి. రెడ్డి [illegible]

ఎక్కడున్న [illegible]
[illegible]
[illegible]
లత్తెమెరిపోయారా, [illegible]

[illegible]
[illegible]
[illegible]
ఎవరు దీని [illegible]

కరువుకాటకాలు

కరువు కాటకాల [illegible], కర్షక
[illegible]
అన్న [illegible] ప్రజలంటె
ఏమి ప్రేమ అయ్యారెంత శ్రద్ధ!

ఎన్టీయారు [illegible]
[illegible] ప్రజలు
పంచిపెట్టిన కరువుప్రాంతాన్ని దర్శిస్తే
నేను [illegible] నీదు ఘనత!

చీఫ్ మినిస్టరుగారి [illegible] గాంధీ!
ముసుగేసి ఆంధ్ర ముఖ్యమంత్రి
నెత్తిమీద ప్రతిది నా పుణ్యమంటాడు
[illegible]

వినాయకచవితి

ఎచట పుట్టినాడో, ఎచ్చోట పెరిగాడో,
తండ్రియెవరో, కన్నతల్లియెవరో
యీ [illegible]
విప్పి మనకు పాటిటెప్పెదెవడు!

నీదు [illegible]
[illegible] ఎవరో మర్త్యలోనే.

ఎలుకవాహనమ్ము విఘ్నాలు తొలగించము బ్రహ్మ
సృష్టికి [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

సినిమాలో

[illegible]
[illegible]
సినిమాలో, [illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

అలహాబాద్

[illegible] అలహాబాదు
[illegible]
[illegible]
[illegible]

[illegible] ప్రతి న్యూసు నమ్మేందు
[illegible]
[illegible]
[illegible]

గోకులాష్టమి

[illegible]
[illegible]
[illegible] బ్రహ్మానందస్వామి! యెందుకు వేస్తు
పండు, కాయ, పూలపత్రి కవికి?

అన్నితెలిసి స్వామి! [illegible]
ఆశ్రమంలో, కవికి అవసరమ్ము
మూడుపూట్ల తిండి, [illegible]
సిద్ధమంటె వచ్చి [illegible]!

తరంగాలు

(2 వ పేజీ తరువాయి)

మంత్రిలో [illegible] తెలుగు మహిళ ప్రతినిధి [illegible]? రాజకీయాలలో [illegible] నాయకులు [illegible] ప్రజలు [illegible] జాగ్రత్త!

సుబ్బారెడ్డిగారికి కోపం వచ్చింది!

ఎమ్మెల్యే [illegible] సుబ్బారెడ్డిగారికి కోపం వచ్చింది [illegible] సుబ్బారెడ్డిగారు [illegible] 'నేను మీకేమి అపకారం చేశా [illegible] మీద [illegible]' అని [illegible] రాజకీయ [illegible]

ఎప్పుడూ మేము ప్రయత్నించింది లేదు, పొందిందీలేదు.

[illegible] మంత్రితో [illegible] మంత్రిని 'ప్లీజ్' చేయడానికి కాకుంటే, మునిసిపల్ సమావేశాన్ని ఎందుకు బాయ్‌కాట్ చేశారన్నది నా ప్రశ్న. "నా అల్లుడు నా మాట వినకుంటే నేనేమిచేసేది, వాళ్ళకు రాజకీయ [illegible]" అన్నారు [illegible] పార్టీ [illegible] శ్రీనివాసులురెడ్డిగారు జిల్లాలో [illegible] కాంగ్రెస్‌ను [illegible], కాంగ్రెస్ ఎమ్మెల్యే [illegible] సుబ్బారెడ్డి [illegible]? జిల్లాలో పార్టీ ఎంత నిర్వీర్యమైపోతున్నదో గమనిస్తున్నారా?

[illegible] వ్యక్తిగత ద్వేషం ఏముం[illegible]

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ తరువాయి)

[illegible] సభ్యులు శ్రీ [illegible] పాల్గొన్నారు. [illegible] పార్లమెంట్ సభ్యులు శ్రీ [illegible] పూలమాలలు వేశారు.

కవికోకిల జయంతి

కవికోకిల దువ్వూరు రామిరెడ్డిగారి జయంతి సభ 11 తేది సాయంత్రం 6-30కి టౌనుహాలులో జరుగుతుంది. దువ్వూరు రామిరెడ్డి [illegible] నెల్లూరు వర్ధమాన సమాజం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే సభను డాక్టర్ [illegible] గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి పి. యశోదారెడ్డి [illegible] దువ్వూరు రామిరెడ్డి అనే అంశంపై ప్రసంగించి, సన్మానం స్వీకరిస్తారు. శ్రీ [illegible] రమణారెడ్డి ముఖ్య అతిథ్యం నెరపుతారు.

సంకాంగుంగి

మహాలయ పక్షం

5వ తేది శనివారము [illegible] 8 తేది మంగళవారం మహాలయ పక్ష ప్రారంభము.

సెప్టెంబర్ తిథులు

5 శని	ద్వాదశి	ఉ	7-00గం.ల
తరువాత	త్రయోదశి	తె	5-00 ,,
6 ఆది	చతుర్దశి	రా	2-17 ,,
7 సోమ	పూర్ణిమ	రా	12-00 ,,
8 మంగళ	పాడ్యమి	రా	10-01 ,,
9 బుధ	విదియ	రా	8-21 ,,
10 గురు	తదియ	రా	6-58 ,,
11 శుక్ర	చతుర్థి	సా	6-00 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు

"విశ్వనాథ నాయకుడు" చిత్రంఖర్చు రెండున్నరకోట్లట!

ఎందుకీ దుబారా?

"విశ్వనాథ నాయకుడు" చిత్రానికి నిర్మాణ వ్యయం రెండుకోట్లు దాటి అయిందట! అయితే ఆ చిత్రం గతి ఏమైందో అందరికీ తెలుసు. మన చిత్రాలకు మార్కెట్ ఎంత? అంత వ్యయంతో ఓ చిత్రాన్ని తీయవచ్చా అన్న ఆలోచన విజయ మాధవి సంస్థకు కలగలేదు. వాళ్ళకు విజయవాడలో ఇతర వ్యాపారాలున్నందు వల్ల ఎంత నష్టమొచ్చినా తట్టుకోగలరు. అలాగని ఇంత ధనాన్ని బూడిదలో పోసిన పన్నీరులా చేయడమెందుకు? ఆ డబ్బును మరోవిధంగా సద్వినియోగం చేసుకోవచ్చుగా? పైగా, తెలుగు సినిమా మార్కెట్లను పాడుచేసినట్లయిందిగా? ఎందుకంటే పెద్ద తారలు, ఎన్ని బ్రహ్మాండమైన సెట్లు, ఎంత ఖర్చు

మద్రాసు సినిమా వార్తలు-విశేషాలు

పెట్టినా ప్రేక్షకులను ఆకర్షించలేక పోయిందే ఆ చిత్రం! పడ్డ శ్రమ, పెట్టిన డబ్బు అంతా ఏమైంది? ఆ చిత్రంతో పాటు విడుదల చేసిన తక్కువ బడ్జెట్ చిత్రాలు [illegible] బాగా ఆడాయి.

మనసును హత్తుకొనే కథ కథనం ఉంటే చాలు- [illegible] హాగు [illegible] ఏ చిత్రమూ విజయ [illegible] అయినా, కొందరు నిర్మాతలు పప్పులో కాలు వేయడం లేదు!! ధనమదం వల్ల, అహంకారం వల్ల మరో ముఖ్యమైన కారణంకూడా ఉంది. ఇతర వ్యాపారాలలో వచ్చిన అక్రమ లాభాలు ఆదాయపు పన్ను శాఖవారి కంటపడకుండా ఉండేలా తప్పుడులెక్కలు సృష్టించడానికి ఈ సినీరంగం ఎంతో తోడ్పడుతోంది —కొరవ 11వ పేజీలో

మనకు సినీభిక్ష పెట్టిన మహానుభావుడు - 'ఫాల్కే'!

"రెండుమైళ్ళ పొడవున్న 57 వేల ఫోటోలను మూడు గంటలలో చూడండి" అంటూ ఒక విచిత్రమైన ప్రకటనని జనం చూశారు! అది 1913 సంవత్సరం మేనెల 17 తేదీ! అదేం విచిత్రమో చూద్దామని జనం తండోపతండాలుగా బయల్దేరారు. బొంబాయిలోని కార్పొరేషన్ థియేటర్‌కు!

ఆ చిత్రం (సినిమా) హరిశ్చంద్ర; ఆ ప్రకటన చేసిన వ్యక్తి దాదాసాహెబ్ ఫాల్కే; భారతదేశంలో తొలి మూకీ చిత్రం విడుదలైన శుభదినం అది; వట వృక్షంలాగా శాఖోపశాఖలుగా దేశమంతా విస్తరించిన సినీరంగానికి తొలిబీజంనాటి, మొలకవేయించిన మహానుభావుడాయన!

కుప్పిగంతులతో, తప్పుగెంతులతో ఒక్కో సినిమాకు 70, 80 లక్షలు పారితోషికం తీసుకుంటూ, విమానప్రయాణాల్లో అలసిపోయి, ఎ. సి. గదుల్లో రెస్ట్ తీసుకుంటున్న ఈనాటి సూపర్ నటీనటులకు ఆయనెవరో తెలియకపోవచ్చు నటనకు ఓనమాలు కూడా తెలియని నట సింహాలకూ, నట [illegible]లకూ, అభిమాన సంఘాలపేరిట వేలంవెర్రిగా ఆరాధనలూ, నీరాజనాలూ అందుకుంటున్న ఈతరం ప్రేక్షకులకు కూడా తెలియకపోవచ్చు ఆయనెవరో!

భారత చలనచిత్ర పరిశ్రమ యావత్తూ సాష్టాంగపడినా ఆయన రుణం తీరదు.

స్మరించుకుందాం!

చిత్రరంగానికి ఈనాటి సోపానాలు ఆయన పెట్టిన భిక్షే! భారత చలనచిత్ర పితామహుడాయన!

సరిగ్గా వందసంవత్సరాలక్రితం అంటే 1887 ఏప్రెల్ 30 తేది నాసిక్‌లో జన్మించారు ఫాల్కే: ఆయన తండ్రి రాజ్ శాస్త్రిఫాల్కే సంస్కృత పండితుడు; దాదా ఫాల్కే బొంబాయిలోని జె జె ఆర్ట్స్ స్కూల్‌లో, బరోడాలో విద్యాభ్యాసం చేశారు.

దేశంలో తొలి కలర్ ప్రింటింగ్‌ప్రెస్ స్థాపించిన ఘనత కూడా ఫాల్కేకే దక్కింది జర్మనీ వెళ్ళి ప్రింటింగ్ పరికరాలు తెచ్చి నాసిక్‌లో ఒక ప్రింటింగ్ ప్రెస్ నెలకొల్పారు; అయితే ఆయన దృష్టి అంతా ఫోటోగ్రఫీమీదనే; దురదృష్టవశాత్తు 1911లో కంటిజబ్బువల్ల ఫాల్కేకు చూపుపోయింది బొంబాయిలో ఆరునెలల చికిత్స తర్వాత ఆయనకు మళ్ళీ చూపు వచ్చాక ఆయన దృష్టి ప్రింటింగ్‌ప్రెస్‌మీదినుంచి; చలనచిత్రాల వైపు మళ్ళింది.

ప్రింటింగ్‌ప్రెస్ అమ్మేసి, వచ్చిన డబ్బుతో 1912లో "ఫాల్కే ఫిలిమ్స్" అనే సంస్థను నెలకొల్పారు. ఇంగ్లండ్ నుంచి మూవీకెమెరా, ముడి ఫిల్మ్, ఇతర పరికరాలు కొనుక్కొచ్చారు బొంబాయిలోని దాదర్ ప్రాంతంలో ఒక చిన్న స్టూడియో నిర్మించారు: ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని, స్థిర చిత్తంతో, చెక్కుచెదరని పట్టుదలతో ఫాల్కే నిర్మించిన తొలిచిత్రం "హరిశ్చంద్ర"

హరిశ్చంద్రుడి పాత్రను ఫాల్కే స్వయంగా పోషించారు ఫాల్కే కుమారుడు బాలచంద్ర లోహితాసుని పాత్రను, ఆయన మిత్రుడు సాలుంకే అనే వ్యక్తి చంద్రమతి పాత్రను పోషించారు.

1912లో ఆరంభమైన ఆయన చలనచిత్రయాగం 1935తో ముగిసింది ఈ మధ్యకాలంలో ఆయన మొత్తం 125 సినిమాలు నిర్మించారు నిజంగా అది పెద్ద రికార్డేనని చెప్పుకోవచ్చు. ఆయన నిర్మించిన కొన్ని చిత్రాలు ఇంగ్లండ్‌లో కూడా ప్రదర్శింపబడి ప్రశంసలు పొందగలిగాయి. 1935 లో విడుదలైన "గంగావతరణ్" ఆయన చివరిచిత్రం ఈలోగా టాకీయుగం ప్రారంభం కావడంతో ఫాల్కేమూకీ చిత్రాలకు ఆదరణ తగ్గింది

భారత చలనచిత్ర రంగంలో ఫాల్కే ఒక ధృవతార! ఆయన పేరుమీద ప్రభుత్వం ఏటా ఫాల్కే అవార్డులు ఇస్తున్నా చిత్రరంగానికి చిరస్మరణీయుడు ఫాల్కే

—అంధ్యాల భారతి

'అశింతలు'లో నగేష్, కళ్యాణ చక్రవర్తి, పూర్ణిమ

నా నాయకత్వంలో మీకు ఇబ్బందులా- ఔరా, ఏమి వైపరీత్యము?

ఏమిటేమిటీ! సినిమారంగంలో 42 ఏళ్ళు హీరోగా, డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ప్రశంసలందుకున్న నా నాయకత్వంలోని రాష్ట్రంలో ఔట్‌డోర్ షూటింగ్‌లు జరుపుకోడానికి అనుమతి పొందడంలో ఇబ్బందులా! ఆ నిబంధనలను సమాచారశాఖలో ఎవరు రూపొందించారు? వాటిని నేను ఈ క్షణంనుండే రద్దుచేస్తున్నాను. ఇటుపైన జంటనగరాలలో నిరభ్యంతరంగా షూటింగ్‌లు జరుపుకోవచ్చు." అని ఎన్. టి. రామారావు తనను కలుసుకున్న నిర్మాతల మండలి అధ్యక్షుడు మల్లెమాల సుందర రామిరెడ్డి ప్రభృతులకు హామీ ఇచ్చారట.

తెలుగు సినిమారంగం నుంచి వచ్చిన తాను ఆ పరిశ్రమ అభివృద్ధికి ఏమీ చేయడంలేదని ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలు ఇంతకాలానికి ముఖ్యమంత్రి దృష్టికి వచ్చాయట. చలనచిత్ర పరిశ్రమలోని వారినుంచి తాను కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి పొందవలసిన అవసరం ఇప్పుడు ఎంతైనావుంది. అందుకే ఎన్నో విషయాలను పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు స్లాబ్ విధానం వల్ల వచ్చిన ఇబ్బందులు, థియేటర్ల విషయంలోను, పన్నుల విషయంలోను

సినీ ముఖ్యుల సమక్షంలో ఎన్టీఆర్ డ్రామా

కూడా ఆయన సదవగాహనతో హామీ ఇచ్చారట ఇంతకాలం ఈ విషయాలను పెడచెవిన పెట్టిన ఎన్.టి.ఆర్ ఇప్పుడు తెలుగుసినిమా పరిశ్రమ పట్ల ఇంత శ్రద్ధ చూపడంలో కిటుకు ఏమిటో! అయినా ఆయన్ని హర్షించనివారెవరూవుండరు ★

కావలి డి. ము. కోర్టులో

O. S. No. 251 of 87

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా కావలి రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజర్
-వాదులు/పిటీషనర్లు

ఆళహరి సుబ్బారావు వగైరాలు
ప్రతివాదులు/రెస్పాండెంట్లు

ది 3) పుంగం సుబ్బరామయ్య S/o. వరసింహం పాతూరు అన్నగారి పాలెం అనువారికి

ఈ నంబరున వాది/పిటీషన్ దావా దాఖలుచేసి యున్నందుకు మీకు నోటీసు నిమిత్తం 13-10-87 తేదీకి వాయిదా వేయబడి యున్నది. ఆ దినం పగలు 10-30 గంటలకు పై కోర్టువారియెదుట మీరు హాజరయి అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు ఏక్సపార్టీగా తీర్మానించబడును.

-ఎం. కృష్ణమూర్తి,
-ఎం. ఈశ్వరప్రసాద్
అడ్వకేట్లు-కావలి.

కుల్లూరు గ్రామపంచాయతీ
కలువాయ మండలం, నెల్లూరుజిల్లా

టెండరు నోటీసు

1987-88 సంవత్సరమునకు కుల్లూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన వస్తువులు దఫాలవారీగా సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు 7-9-87 తేది సాయంత్రము 4 గంటలవరకు స్వీకరించబడి, ఆ దేరోజు సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును. స్టాండర్డు కంపెనీలకు చెందిన "APL" మరియు "ఫిలిప్స్" కంపెనీలకు సంబంధించిన వారు మాత్రమే పాల్గొనవచ్చును. టెండరువేయువారు ఇతర విషయములు సర్పంచ్‌గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వీధిదీపముల ట్యూబులు బ్రాకెట్లు, హోల్డర్లు మరియు పట్టీలు, చోకులు, వైర్లు వగైరా దఫాలవారీ సప్లయి. టెండరు డిపాజిట్ 50/-

ఎల్. సోమిరెడ్డి
సర్పంచ్

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, కోదండరామనగరులో (ఆర్.టి.సి డిపో) 38 అంకణముల స్థలములో క్రింద పైన సుమారు 42 అంకణముల కట్టుబడిగల అధునాతన వసతులతో నిర్మించబడిన ఇల్లు అమ్మబడును. లేక ఒంటులో సగంగాని అమ్మబడును. కావలసినవారు అదే ఇంట్లో మిద్దెమీద సంప్రదించండి.

జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

వ్యక్తం చేస్తున్నారు ఒక లేబూరు యువకుడు ఈ ఏడాది లేబూరు కాలువ ఇక్కడ వంత జనం విధులకు ట్రాక్టర్ లైట్లు ఏర్పాటు చేశారట ఇదే వారి సంతాపానికి కారణం.

జి. కె. రెడ్డికి ఇందుకూరు పేట జోహార్లు

ప్రముఖ ప్రజ్ఞాశీల ఐర్లి లిమ్లో వ్యక్తియగు జి. కె. రెడ్డికి, ఆయన స్వగ్రామస్థులు ఘనంగా జోహార్లర్పించారు. 29 తేది సాయంత్రం ఇందుకూరుపేటలో శ్రీ వివేకానంద సేవక సమితి ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభను మండలాధ్యక్షుడు శ్రీ జెట్టి రామచంద్రారెడ్డి అధ్యక్షించారు. శ్రీ జె. కె. రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీ సి. వి. శేషారెడ్డి, శ్రీ కొన్నలగడ్డ రామారావు, శ్రీ పట్టెపల్లి మల్లికార్జున తదితరులు మాట్లాడారు. శ్రీ కొన్నలడ్డ మురహరిరావు వందనాలు తెల్పారు.

గండిపాళెం స్కూలు- మాజీ సైనికుని ఫిర్యాదు

గండిపేటలోని రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపల్ తన కుమారుడికి అన్ని అర్హతలుండికూడా సీటు ఇవ్వడంలేదని ఆరోపిస్తున్నారు గంగా ప్రభాకరచౌదరి అనే మాజీ సైనికోద్యోగి! ఈ స్కూలులో సైనికోద్యోగుల పిల్లలకు ఒక సీటు రిజర్వుచేసివున్నారట ప్రవేశ పరీక్ష, ఆ తర్వాత ఇంటర్వ్యూలో తగిన మార్కులు పొందిన తన పిల్లవాడికి దాన్ని కేటాయించమని అడిగితే నిరాకరించారట. రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూళ్ళ అధికారి ప్రత్యేకంగా జాబు వ్రాసినాకూడా పట్టించుకోలేదట. ఆయన అడిగిన 'లంచం' ఇవ్వలేకపోవడం వల్లనే తన కుమారుడికి అన్యాయం జరిగిందన్నది చౌదరి ఆరోపణ.

ప్రిన్సిపల్ గారూ- విశిష్టమైన స్కూలండీమీది - ఇటువంటి విమర్శలకు అవకాశం కల్పించకండి!

కురుగొండ టీ బంకు

ఓజిలి మండలం కురుగొండలో చిన్న టీ బంకు పెట్టుకొని బ్రతుకుతున్న నాగనూరు రామమూర్తి అనే వైశ్యుడిపై గ్రామస్థులు దౌర్జన్యంచేసి, బంకు కూల గొట్టారని ఒక ఫిర్యాదు. తాము చెప్పిన మాట విననందుకు ఆగ్రహించి ఈ దుర్మార్గానికి పాల్పడ్డారట. పోలీసులకు చెప్పుకున్నా, ముఖ్యమంత్రికి టెలిగ్రాంలు ఇచ్చినా తనగోడు ఎవరూ పట్టించుకోవడంలేదని పాపం ఆ పేద వైశ్యుడు వాపోతున్నారు. గూడూరు సబ్ కలెక్టర్ కరుకైనఅధికారి అనిపేరు; ఆయన దృష్టికి రాలేదా ఈ దురంతం?

పాటూరు స్కూలుకు క్లాక్

కోవూరు తాలూకా పాటూరు హైస్కూలుకు శ్రీ సోమంచుల రఘురామరెడ్డిగారు ఒక గోడగడియారం బహూకరించారట. ఈ సందర్భంగా ఒక సభపెట్టి మండలాధ్యక్షుడు శ్రీ పి రమణయ్య, ఎం.డి.ఒ. తదితర అధికార్లు మాజీ హెడ్మాస్టరు శ్రీ సుందరం రెడ్డిగారి వదాన్యతను ఉగ్గడించారట.

రఘురామరెడ్డి వంటి కుబేరులివ్వవలసింది గోడగడియారాలవంటి అల్పవిరాళాలా? వారి స్థాయిని కించపరుచుకోవడం కాదూ ఇది?

గూడూరు ఎంసిమార్కెట్టు

గూడూరు టౌనులోని కోర్టు సెంటర్,

పాలిటి తీర్మానించింది.

తమంద్రులో ఒక మంచినీళ్ళ పంపు రిపేరు చేయించమని అడిగితే డబ్బు లేదని నిరాకరించింది, పాత బస్టాండులో ఎవరూ వాడని కూడలిలో 9 వేలు ఖర్చు పెట్టి కొత్తపంపు వింగడం ఎక్కడి న్యాయమని కౌన్సిలర్ శ్రీ యల్లసిరి గోపాలరెడ్డి అధికార్లను నిలదీశారీ సమావేశంలో!

కావలి మినిపంపింగ్ స్కీం

కావలి టౌనులోని వేమిరెడ్డి వారివద్ద కొత్తగా నిర్మించిన మిని వాటర్‌పంపింగ్ స్కీంను ఛేర్మన్ డాక్టర్ ప్రభాకర నాయుడు 27 తేది స్విచ్ ఆన్ చేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్ బాల్స కమీషనరు తదితరులు మాట్లాడారు. స్కీం కోసం కృషి జరిపిన కౌన్సిలర్ శ్రీ తోట వెంకటేశ్వర్లును ఛేర్మన్ అభినందించారు.

కావలిలో వినాయకుడు

విశ్వహిందూ పరిషత్ కావలిలో 27 ప్రాంతాలలో వినాయకుని విగ్రహాలు నెలకొల్పి శాస్త్రోక్తంగా పూజాదులు నిర్వహించింది.

సోమశిల

(5 వ పేజీ తరువాయి)

వద్దాన్ను. వచ్చినవారు నిప్పుమీద నిలబడినట్లు పోవాలి పోవాలి అని తొందర చేసి తూతూ మంత్రంగా సభ జరిపించేశారు.

ప్రాజెక్టు ముఖద్వారంలో నెలకొల్పిన శిలాఫలకం ఆవిష్కరణతో కార్యక్రమం మొదలైంది. టెంకాయ కొట్టమని మన మంత్రిని అధికార్లు అడిగితే, నాకు ఓపికలేదు, మీరే కొట్టేయండి అన్నారాయన. తర్వాత శివాలయంలో పూజ

అది కాగానే బహిరంగసభ. మన మంత్రే అధ్యక్షించారు ఎవ్వరూ రెండు నిముషాలకంటే మాట్లాడడానికి లేదు, లైటుకు ఆలస్యమైపోతుంది అని ఆదేశించారు. ముందు తెలుగుగంగ స్పెషలాఫీసరు శ్రీ శివరామకృష్ణయ్య ముఖ్యమంత్రిని, మంత్రిద్వయాన్ని కీర్తించారు. జి.ప ఛేర్మన్ శ్రీ నేగా వరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, డాక్టర్ వి. సుందరరామరెడ్డి, నెల్లూరు మునిసిపల్ ఛేర్మన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి, శ్రీ పి సి. రెడ్డి, మాజీ జి.ప ఛేర్మన్ శ్రీ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి తదితరులంతా మాట్లాడారు.

మనమంత్రి మామూలు ధోరణిలోనే ఎన్టీఆర్‌కు భజనచెక్కలు వాయించి, కేంద్రప్రభుత్వాన్ని తమిళనాడును కట్టి తెక్కపక్కలు పెరువుపెట్టి, త్వరలో అన్నగారిచేత మళ్ళీ ప్రారంభోత్సవం జరిపిస్తామని ప్రకటించి దిగిపోయారు.

నీళ్ళమంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తెలుగుగంగ పథకం ఆగదిలేదని ప్రకటించారు. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రామిరెడ్డి వందన సమర్పణ చేశారు

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

ఢిస్తున్న కొత్త హైస్కూళ్ళ వ్యాసంగం రతుర్మర్ధంగా వున్నాయి. మా గ్రామంలో హైస్కూలుకోసం చందాలు దండి, డిపాజిట్ కట్టాం. విద్యామంత్రే వచ్చి ప్రారంభించారు. 8, 9, 10 తరగతులు ప్రారంభమౌతున్నాయి. కానీ టీచర్ల నియామకంమాత్రం జరగడం లేదు.

తెలుసు. ఈ పాఠాలను సరైన టీచర్లు లేకుండా పిల్లలెట్లా చదవాలి? ఎవ్వరైమరి అయ్యవార్లు వీటెట్లా చదువు చెప్పగలరు? టీచర్లను నియమించరే వచ్చాక కొత్తహైస్కూళ్ళు పెట్టడందేనికి? పిల్లల భవిష్యత్ పాడుచేయడందేనికి?

కొత్త విద్యాశాఖ ఛేర్మన్ శ్రీ నేగా నారసింహారెడ్డిగారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని హైస్కూళ్ళ పరిస్థితి చక్కదిద్దాలని మనవి.

వావిళ్ల -ఎస్. రామయ్య

స్టాంపుల కరెన్సీ

వ్యాపార ప్రపంచంలో కరెన్సీకంటే చెక్కులు, డ్రాఫ్టులు, క్రెడిట్ కార్డులకే విలువెక్కువ ధనికులు, వ్యాపారవేత్తలు మాత్రమే ఈ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకుంటున్నారు; వినియోగించుకోగల్గుతున్నారు కానీ పేదలకు ఆ అవకాశం లభించడంలేదు

పేదలు, మధ్యతరగతి ప్రజలు ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికిపోయేటప్పుడు కరెన్సీబదులు పోస్టల్ స్టాంపులను వాడుకొనేవీలు కలుగజేయకూడదా? స్టాంపులను పోస్టాఫీసులలో డబ్బుగా మార్చుకునే వసతి కలిస్తే ఎంతోమేలు జరుగుతుంది

గూడూరు -కె. దాసరిరెడ్డి

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
కోవూరు-నెల్లూరుజిల్లా

వేలము నోటీసు

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోవూరు బ్రాంచివారు ఇచ్చిన ఋణము ఖాతా ఇంతవరకు కట్టనందున ఈ క్రింద కనుపరచిన వెల్డింగ్ షాపును, పోతిరెడ్డిపాళెం సెంటర్ పాలుచింతలవద్ద 10-9-87 తేది గురువారం సాయంత్రము 4 గంటలకు బహిరంగముగ వేలము వేయబడును. సదరు వేలములో పాల్గొనదలచినవారు రు. 500/- (ఐదు వందలు) ధరావత్తుగా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. వేలం వేయుటకును నిలుపుదల చేయుటకును బ్యాంకివారికి అధికారము కలదు.

అడ్రస్ : పాలుచింతల పోతిరెడ్డిపాళెం సెంటరు వేలం వేయు వస్తువులు : వెల్డింగ్ షాపుకు సంబంధించిన మెషినరి (ఎచ్చట వున్నది అచ్చటనే)

-బ్రాంచి మేనేజరు
కోవూరు

ముత్తుకూరు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. 21/87 2-9-87 తేది

నెల్లూరుజిల్లా, ముత్తుకూరు మండలం, ముత్తుకూరు గ్రామ పంచాయతీలో ఈ క్రిందిపనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు 16-9-87 తేది బుధవారము మధ్యాహ్నము 3 గంటల వరకు కార్యనిర్వాహణాధికారివారికిగాని లేదా వారి అనుమతి పొందినవారిచేగాని స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నము 3-30 గంటలకు హాజరుకాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ప్రతిపనికి నిర్ణయించిన ధరావత్తు మొత్తమును కార్యాలయములో చెల్లించి రశీదునుపొంది టెండరుకు జత పరచవలెను. ధరావత్తును చెల్లించిన రశీదును జతపరచి దాఖలుచేయని టెండరు నిరాకరింపబడును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

వ. సం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు
1)	క్రొత్త హరిజనవాడలోని రొయ్యల మొలకయ్య యింటివద్ద ఫిల్టరుపాయింటు వేయుట	1400/-	70/-
2)	బోడిస్వామి కంద్రికలో ఫిల్టరుపాయింటువేయుట	1400/-	70/-
3)	కట్టక్రింద గిరిజన కాలనీలో ఫిల్టరుపాయింటు వేయుట	1400/-	70/-
4)	అరుంధతియవాడలో ఫిల్టరుపాయింటు వేయుట	1400/-	70/-
5)	బలిజపాళెము కృష్ణయ్య యింటివద్ద ఫిల్టరు పాయింటు వేయుట	1400/-	70/-
6)	గొల్లవీధిలోని గమళ్ళ చెన్నయ్య యింటివద్ద ఫిల్టరుపాయింటు వేయుట	1400/-	70/-
7)	గొల్లవీధిలో రమణయ్య యింటివద్ద ఫిల్టరు పాయింటు వేయుట	1400/-	70/-
8)	సిమెంటుచెట్ల ప్రక్కన వున్న గిరిజనకాలనిలో ఫిల్టరుపాయింటు వేయుట	1400/-	70/-
9)	బందలదొడ్డి వీధిలో ముస్లిముల యింటివద్ద ఫిల్టరుపాయింటు వేయుట	1420/-	70/

జి. వెంకట్రావు
కార్యనిర్వాహణాధికారి

దయామయుడు

అమోఘమైన దర్శకత్వ నిపుణతతో ప్రేక్షకుడ్ని కదలించి, కన్నీరొలికిస్తున్నాడు

[illegible]

చిత్ర సమీక్ష

★

గ్రిద్దలూరు గోపాలరావు

[illegible]

సినిమా

(9 వ పేజీ తరువాయి)

నిర్మాతల అగచాట్లు

[illegible]

[illegible]

చిరంజీవి ఫ్యాన్స్-

ఎందుకీ ఆడంబరం

[illegible]

గ్రంథ సమీక్ష

(4 వ పేజీ తరువాయి)

[illegible]

ఈ విధంగా శ్రీ బి. యల్. యజ్ఞాచార్యగారు, రంగస్థల నటులుగా, దళవ చిత్ర రచయితగా, సహనర్తకులుగా, ఎంతో అనుభవమును గడించి, ఈ పురాణ లీలా ఘట్టమును రచించి, నాటక సమాజములవారు, ఉత్సాహవంతులైన నటులు, ఆదరించి, ప్రకటించినచో, ఆచార్యగారి ఆత్మకుశాంతి, అమరమైన కీర్తి లభించగలదు. వారి కృషి సఫలీకృతము కాగలదు.

దొంతలి దుర్ఘటన

రాజకీయ హత్యా? హత్యా రాజకీయమా?

మా ప్రత్యేక విలేఖరి

ఒకో సంఘటన అనాలో, మరో పేరు గాలో మాకిరో సంచలనం సృష్టించలేదుగాని, 'దొంతలి' గ్రామంలాగా [illegible] రాష్ట్రవ్యాప్త ప్రచారానికి నోచుకున్నది నెల్లూరు రూరల్ మండలంలోని ఈ కుగ్రామం ఇప్పుడు రాజకీయ నాయకుల 'పిక్నిక్' కేంద్రంగా మారిపోయింది. వివిధ పార్టీల [illegible] పడుతూ పరుగులు తీస్తున్నాయి.

వినాయకచవితికి ఒక్కరోజు ముందు 27 తేదీ మధ్యాహ్నం దొంతలి గ్రామ పొలిమేరలలో మండి ఆదిశేషయ్య అనే యాదవకుల గ్రామ రైతులు కత్తులు కటారలతో దాడిచేసి చంపారు. ఈ దాడిలో వెల్లంకొండ సుబ్బయ్య అనే హరిజనుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. వీరిద్దరూ గ్రామ టూరు ఫారెస్ట్ పొలాల్లో పనిచేసి తిరిగివస్తున్నారట; అటకాయించి దాదాపు 14 మంది హఠాత్తుగా పైనబడి చంపారట.

దాదాపు నాలుగేళ్ళుగా ఈ కుగ్రామంలో రైతులకు, కూలీలకు మధ్య కలుగుతున్న వివాదాలు, చెలరేగుతున్న ఘర్షణలకు పరాకాష్ట ఈ దుర్ఘటన. నిండా రెండునందల ఇళ్ళుకూడాలేని ఇల్లిపల్లెటూరు ఇది. వీరిలోకూడా దిన పత్రికలు వర్ణించినట్లు 'భూస్వాములు' ఎవరూ లేరు. అందరూ మధ్యతరగతి రైతులే! గ్రామ పెత్తనంకోసం రైతులకు, హరిజనులు యాదవులకు మధ్య చాలా సంవత్సరాలనుంచి పోరాటం సాగుతూందట. మండి శేషయ్య కూలీలనాయకుడు అతనికి యాదవులతోపాటు హరిజనుల మద్దతుకూడా లభించిందట. ఇటీవలే ముగ్గురాలతో కూలిరేట్ల విషయంలో సమ్మె కట్టి రైతుల పొలాలలో పని నిల్పేశారట.

శేషయ్యకు పక్కనే వున్న గ్రామ టూరు ఫారెస్ట్ పొలాలలో కూలీలు నర ఘటాదేసి [illegible] లభించిందట. దానితో గ్రామ హరిజనులకు మంచి మారికో తెలిసింతనని దొరికింది. ఇంకొక ప్రక్క రైతులకు, హరిజనులకు మధ్య తరచు ఘర్షణలు జరుగుతుండేవట. మూడు నెలల క్రితం శేషయ్య అనుచరులు రైతుల పక్షంగావుండే పుల్లయ్య అనే వ్యక్తిని అమ్ముల్లో దంచడానికి యత్నించారట. ఆ దాడిలో అతనికి రెండుకాళ్ళు విరిగిపోయాయి. ఆకస్మాత్ ఒకరోజు వీరందరూ గ్రామంలో ఊరప్రదర్శనలాగా ఒక ఊరేగింపు జరిపి, ఒకరిద్దరు రైతుల ఇళ్ళపై రాళ్ళు రువ్వారట.

ఇన్ని సంఘటనలు ఘర్షణలు జరుగుతున్నా పోలీసులు కఠినమైన చర్య తీసుకున్నట్లు లేదు. దానితో ఇరు పక్షాలకూ తెగింపుధోరణి వచ్చినట్లుంది. హరిజనులపై జామీను కేసు పెట్టారట కాని, అది ఎవరిలోనూ భయం కల్గించలేదు. ఈ పూర్వ రంగంలో శేషయ్యను హతమార్చాలనే నిర్ణయానికి వచ్చినట్లున్నారు రైతులు. వీరికి రాజకీయ నాయకుల అండదండలు కాని, ప్రోద్బలంకాని వున్నట్లు కన్పించడంలేదు. శేషయ్య బ్రతికుంటే గ్రామంలో తమకు నిలువ నీడ వుండదన్న తలంపు, అతన్ని హతమార్చితే హరిజనులు తమ మాట వింటారనే ఆలోచన ఈ దుర్ఘటనకు ప్రేరణ కల్గించి వుండవచ్చు. ఆ తెగింపుతో 27 తేదీ మధ్యాహ్నం దారికాచి ఈ దురాగతానికి పాల్పడ్డారు. గాయపడిన వెల్లంకొండ సుబ్బయ్య శేషయ్యకు కుడిభుజంలాగా మెలిగేవాడట.

ఈ గ్రామంలో రైతుల అధికభాగం కమ్మకులస్తులు కావడం, చనిపోయినది యాదవ కులస్తుడైనా, హరిజనుల నాయకుడు కావడం సహజంగానే ఈ దుర్ఘటనకు రాజకీయ రంగు అలముకున్నది. నిజానికి రెండు వర్గాల వారికి చెప్పుకోదగిన రాజకీయ సంబంధాలు కన్పడడం లేదు. హరిజనులు ఇటీవల వరకు సి.పి.ఎం.తో కలిసి పనిచేశారట; మండల ఎన్నికల్లోమాత్రం కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. రైతులు ఈ మధ్యవరకు సుబ్బల వెంకటరత్నంనాయుడు అనుచరులు; మండలంలోమాత్రం తెలుగు దేశానికి, సి.పి.ఎం.కు అనుకూలమైనారట. వీరిలా వ్యక్తిగతమైన రాజకీయ అనుబంధాలకంటే వీరికి వుంటే వారలు, వారలు వుంటే వీరికి వుండడం అన వాయితీగా వస్తున్నట్లుంది.

హత్య ఎవరు ఎవర్ని చేసినా ముక్త కంఠంతో నిరసించవలసిందే కాని, దొంతలి సంఘటనను కారంచేడుతో సరిపోల్చడం సబబుగా కన్పడడంలేదు. నిజానికి ఈ దుర్ఘటనలో రాజకీయమే కాదు, కులాల ప్రస్తావనకూడా పెద్దగా కన్పడడంలేదు. గ్రామపెత్తనంకోసం కూలిరేట్లకోసం ప్రారంభమైన కీచులాట చిలికిచిలికి గాలివానైందే తప్ప సామూహిక మారణకాండకు, అత్యాచారాలకు ఇక్కడ ఆస్కారంలేదు: అంత తెగువ తెంపు గ్రామంత రైతులకు వున్నట్లుకూడా కన్పించతలేదు, పలుగ్రామాలలో వున్నట్టే వర్గ కక్షలు మాత్రం పుష్కలంగా వున్నాయి.

ఇది రాజకీయ హత్య అవునో కాదో మనకు తెలియదుకాని ఈ హత్యతో రాజకీయం సాధించే ప్రయత్నాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. ఈ సంఘటన జరిగిన వెంటనే కలెక్టరు శ్రీమతి లక్ష్మీ పార్థసారథిభాస్కర్, ఎడిషనల్ ఎస్.పి. శ్రీ కాశీనాథ్ దొంతలి వెళ్ళి కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతుడి కుటుంబానికి రెండువేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు.

డిసిసి అధ్యక్షుడు శ్రీ కె.వి. సుబ్బారెడ్డికూడా వెళ్ళి హరిజనులను పలకరించారు. డిసిసి కోశాధికారి శ్రీ జె.కె. రెడ్డి పత్రికా విలేఖరులను స్వయంగా దొంతలికి తీసుకునివెళ్ళి పరిస్థితులు చూపించారు పైగా ఆయన మృతుడికి, గాయపడిన వారికికూడా చెరి ఐదువేల రూపాయల విరాళం తన స్వంతజేబు నుంచి తీసి ఇచ్చారు. 30 తేదీ రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈ గ్రామం సందర్శించారు. 3 తేదీ మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి వెళ్లి వారిని ఓదార్చి వచ్చారు. జనార్ధనరెడ్డికి ఆ హరిజనులు పెద్దఎత్తున స్వాగతంచెప్పి సభకూడా ఏర్పాటు చేశారు. రేపోమాపో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి కూడా రానున్నారట

పోలీసులు 3 తేదీ మొత్తం 14 మంది నిందితులలో 12 మందిని అరెస్టుచేశారు మరిద్దరు ఇంకా పరారీలో వున్నారట ★

విజా. సి.

(మొదటిపేజీ తరువాయి)

ఆ హక్కు నిస్తామని ఎన్టీఆర్ తలపెడుతున్నట్లు తెలుస్తోంది. అదికూడా తక్షణం చేయడం వీలుకాదని, సమయం సందర్భం చూసి ఎప్పుడో తానే ప్రకటిస్తానని ఎన్టీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది.

[illegible] గంగాధర్ [illegible] మాత్రం [illegible] కృష్ణమూర్తి [illegible] గంగాధర్ తన ఇంట్లో [illegible] ★

చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శిగా ఆయన [illegible] చరుడు తులసిరెడ్డిని [illegible] ఒక ఊహాగానం తులసిరెడ్డి [illegible] సింగ్ [illegible] పార్టీని [illegible] తులసిరెడ్డిని ముందుకునెట్టి [illegible] అవకాశం [illegible] ఉత్సాహంగా సిద్ధపడతారో లాగించుకోవడానికి ఈయన అంతే సంతోషంగా సిద్ధపడతారు

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు. 50.00
ఆరు నెలలకు	26.00

విడి ప్రతి ఒక్కరూపాయి

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001